TJ99 అనుక్షణం జనం కోసం NEWS

WWW.TELUGUJYOTHIDAILY. IN
www.epapertelugujyothidaily. in

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 55 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | బుధవారం 1 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM




## ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా
# తెలంగాణ

- హైదరాబాద్ నుంచే ప్రపంచ విమానయాన భవిష్యత్‌కు దిశానిర్దేశం
- గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం
- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల పనులు త్వరలో ప్రారంభం...
- కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో గ్రీన్ సిగ్నల్
- 'మేడ్ ఇన్ తెలంగాణ' ఇప్పుడు ప్రపంచ అత్యాధునిక యుద్ధ విమానాల్లో ఎగురుతోంది
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు తెలంగాణ కొత్త కేంద్రంగా అవతరిస్తోందని, ఇకపై అత్యాధునిక విమానాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయారీలో హైదరాబాద్ ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవబోతోందని రాష్ట్ర - మిగతా3లో


## ఏముందో అదే చెబుతా...
# చెప్పిందే చేస్తా




- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నా రాజకీయ జీవితం
- బెల్టు షాపులు తప్ప కేసీఆర్ పాలనలో వచ్చినవేమీ లేవు
- కూలిన 'కాళేశ్వరం' నుంచి చుక్క నీరు తీసుకోకున్నా పంటలు పండాయి
- వైఎస్సార్ రైతులకు ఉచిత విద్యుత్ తెచ్చి బిల్లులు మాఫీ చేశారు
- రైతు భరోసా ఖరీఫ్ నిధుల విడుదల సభలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు
- భవిష్యత్తులో పంట వేసిన రైతులకే భరోసా: మంత్రి తుమ్మల

హైదరాబాద్

'అధికారం కోసం అబద్ధాలు చెప్పను. ఏముందో అదే చెబుతా... చెప్పిందే చేస్తా. అబద్ధాల పునాదులపై ప్రభుత్వం నడపను. ఈ ప్రభుత్వం రైతులది, పేదలది, మహిళలది, నిరుద్యోగులది. పదవి శాశ్వతం కాదు... మాట శాశ్వ తం. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నా రాజకీయ జీవితం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబా ద్‌లోని శిల్పకళా వేదికలో రైతు భరోసా పథకం కింద ఖరీఫ్ పెట్టుబడి - మిగతా3లో



## హర్మ్మాజ్‌లో నౌకాయాన స్వేచ్ఛ కీలకం


- పశ్చిమాసియా తాజా పరిణామాలపై ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌తో ప్రధాని మోదీ చర్చ
- హర్మ్మాజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయానం భారత్‌తో పాటు ప్రపంచానికి కీలకమని స్పష్టం
- హర్మ్మాజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయానం కొనసాగాలని!
- అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గంలోనే పరిష్కరించాలన్నదే భారతదేశం స్థిరమైన వైఖరి




## గ్రామ పంచాయతీలదే
# కీలక పాత్ర

- జులై 1 నుంచే వీబీజీ రామ్‌జీ చట్టం అమలు
- రూ.కోట్లల్లో బకాయిలు చెల్లించలేదని కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు
- MGNREGA స్థానంలో వీబీజీ రామ్‌జీ చట్టం జులై 1 నుంచే అమల్లోకి
- రాష్ట్రాలపై భారం పెరుగుతుందని, బకాయిలు చెల్లించలేదని కాంగ్రెస్ ఆరోపణలు

## ప్రజల జీవితాల్లో
# మార్పే లక్ష్యంగా



- కేంద్ర కార్యదర్శులతో ప్రధాని మోదీ కీలక సమావేశం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆత్మనిర్భర్ భారత్‌పై ప్రధాని నరేంద్ర మోదీ సమీక్ష
- ప్రభుత్వ పథకాల ప్రభావం ప్రజల జీవితాల్లో స్పష్టంగా కనిపించాలని ఆదేశం
- మొత్తం ప్రభుత్వ యంత్రాంగం ఒకే లక్ష్యంతో పనిచేసే విధానాన్ని అమలు చేయాలి
- శాఖల మధ్య ఉన్న అడ్డంకుల్ని తొలగించి, సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగితే ప్రభుత్వ పనితీరు మరింత సమర్థవంతంగా ఉంటుంది



## ఇక డాలర్‌తో పనిలేదు...
## భారత్-జపాన్ కీలక ఒప్పందం!

- డాలర్‌ను పక్కనపెట్టి యెన్-రూపాయి ప్రత్యక్ష లావాదేవీలకు భారత్-జపాన్ సన్నాహాలు
- ప్రధాని మోదీతో జపాన్ ప్రధాని సనాయె తకైచి భేటీలో కీలక చర్చ
- తగ్గనున్న ఫారెక్స్, లావాదేవీల ఖర్చులు.. వేగవంతం కానున్న వాణిజ్యం
- భారత్‌లో జపాన్ కంపెనీలకు ప్రోత్సాహం.. పెరగనున్న ప్రైవేట్ పెట్టుబడులు
- త్వరలో ఆర్‌బీఐ, జపాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ మధ్య అవగాహన ఒప్పందం

## సాదాబైనామా భూముల
# సమస్యకు చెక్

- అర్హులైన వారికి పట్టాదారు హక్కులు
- ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల నోటీసులు జారీ
- గ్రామస్థాయి విచారణ నిర్వహించి భూములపై అభ్యంతరాల స్వీకరణ
- సాదాబైనామాలకు భూభారతిలో ఇప్పటికే 3.65 లక్షలకుపైగా పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ




హైదరాబాద్

తెలంగాణలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా భూముల సమస్యల పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. 9.25 లక్షల దరఖాస్తులను పరిశీలించి 6 లక్షలకుపైగా నోటీసులను రెవెన్యూ శాఖ జారీ చేసింది. నిర్ణీత గడువులోగా విచారణలు పూర్తి చేసి అర్హులైన రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందజేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. తెలంగాణలో సాదాబైనామా భూముల సమస్య దశాబ్దాలుగా రైతులను వెంటాడుతోంది. అధికారిక రిజిస్ట్రేషన్ లేకుండా తెల్ల కాగితాలపై జరిగిన భూముల క్రయవిక్రయాలు అధికారిక రికార్డుల్లో నమోదు కాకపోవడంతో లక్షలాది మంది రైతులు తమ భూములపై చట్టబద్ధమైన హక్కులు పొందలేకపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 9.25 లక్షల మంది రైతుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా వారు బ్యాంకు రుణాలు, రైతు భరోసా, పంట బీమా తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. 2020లో అప్పటి బీఆర్ఎస్ - మిగతా3లో



## రక్షణ పరిశ్రమలో జరుగుతున్న పనులు ప్రశంసనీయం

- దేశానికి బలమైన ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, జాతీయ భద్రతే మూలస్తంభాలు
- దేశంలో ఏర్పాటు చేస్తున్న రక్షణ కారిడార్లు కొత్త పరిశ్రమలకు అవకాశాలు కల్పిస్తున్నాయి
- వడోదరలో వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో రక్షణ మంత్రి ప్రసంగం
- 2003లో ప్రారంభమైన వైబ్రెంట్ గుజరాత్ ఇప్పుడు వికసిత్ భారత్ లక్ష్యానికి జాతీయ ఉద్యమంగా మారిందన్న రాజ్‌నాథ్

## రైతుల ఖాతాల్లో
# రూ.9,000 కోట్లు

- రైతు భరోసాతో తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక కానుక
- ఖరీఫ్ నుంచే 7 రకాల సన్న వడ్లకు బోనస్
- రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం
- రెండున్నరేళ్లలో రైతుల కోసం రూ.80 వేల కోట్ల వ్యయం
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్

తెలంగాణ రైతాంగం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరో చారిత్రక నిర్ణయం అమలు చేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగిన రైతు భరోసా సదస్సులో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేంద్ర మోహన్ తదితరులతో కలిసి పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు నుంచే రాష్ట్రవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను నేరుగా జమ చేస్తున్నామని ప్రకటించారు. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని... రైతు నవ్వితేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని" అన్న నమ్మకంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల్లో - మిగతా3లో

# ఉత్కంఠ రేపే క్షణాలు గుండెల్ని పిండేసే, నిజాలు








**డ్రగ్స్ మాయాజాలంలోచిక్కుకున్న నేటి యువతరం కథ చిత్రం " వీకెండ్ పార్టీ "**

**తెలుగు జ్యోతి జూన్ 30 హైద్రాబాద్ :**

నేటి యువతరం దేశానికి వెన్నెముక, కానీ ఈ ఆధునికత పేరుతో సాగుతున్న కొన్ని సంస్కృతులు ఆ వెన్నుముకను " నట్టేట ముంచుతున్నాయి. అందులో అత్యంత ప్రమాదకరమైన " డ్రగ్స్ మహమ్మారి " శని ఆదివారాలు వచ్చాయంటే చాలు, కాసేపు సేద తీరడానికి... ఎంజాయ్ చేయడానికి.. అని మొదలయ్యే వీకెండ్ పార్టీ "" నేడు చాలామంది యువతీయువతలకు మృత్యుపాషాలుగా మారుతున్నాయి. కేవలం ఒక రాత్రి సరదా కోసం, స్నేహితుల ఒత్తిడి వల్ల లేదా స్టేటస్ సింబల్ అనుకుంటూ తీసుకునే మొదటి డోస్ వారిని జీవితాంతంమ త్తుకుబానిసలనుచేస్తుంది.నిజజీవితంలో జరిగిన ఇలాంటి గుండెల్ని పిండేసే సంఘటనల ఆధారంగా నేటి యువత ఈ విష వలయాలలో ఎలా చిక్కుకుపోతుందో కళ్లకు కట్టేలా చూపిస్తున్న చిత్రమే "వీకెండ్ పార్టీ"కీర్తిశేషులు బోయ జంగయ్య జరిగిన సంఘటనను తీసుకొని కథగా మలిచి ఆ కథసంచలనం సృష్టించడమేకాదు. ఆయనకు అప్పట్లోఎన్నోఅవార్డులను తెచ్చి పెట్టిన కథ అమ్మాయిలు సరదాగా సాగర్ లో గడపడానికి ఏర్పాటు చేసుకున్న వీకెండ్ పార్టీ అనూహ్యమలుపులకు, దారితీస్తుంది. ఆనందంగా మొదలైన ఆ వేడుక లో ఊహించని సంఘటనలు జరుగుతాయి.ఒక ఘటన వెనుక ఇంకొక ఘటన, జరగడంతో పరిస్థితులు పూర్తిగా మారిపోయి అసలు ఏమి జరిగిందని??లి ఉత్కంఠలి మధ్య... స్క్రీన్ ప్లేను జోడిస్తూ ప్రేక్షకులను కథలో భాగస్వాములను చేస్తూ, పాత్రల మధ్య సంఘర్షణలు, కథలోని మిస్టరీ అంశాలను సమతుల్యం చేస్తూ, చివరి వరకు ఆసక్తిని నిలబెట్టారు. క్రైమ్ థ్రిల్లర్ కు అవసరమైన టెన్షన్ను తెరపై సమర్థవంతంగా చూపించారు. ఇక బాహుబలి ప్రభాకర్ తన పాత్రలో పూర్తిగా ఒదిగిపోయి తన అనుభవంతో పాత్రకు ప్రత్యేక బలం తీసుకొచ్చారు. క్షణకాలం మత్తు జీవితాంతం కన్నీళ్లు ,ప్రస్తుతము ఆహా ఓటీటీ లో, స్ట్రీమింగ్ అవుతూమంచిస్పందననుసొంతం చేసుకుంటూ పలువురు ప్రశంసలు కురిపించడం విశేషం.నల్ల అమరేందర్ గారి స్వీయ దర్శకత్వంలో వచ్చిన ' వీకెండ్ పార్టీ"లి కేవలము ఒక క్రైమ్ థ్రిల్లర్ మాత్రమే కాదు. ప్రేక్షకులను చివరి వరకు ఆలోచింపచేసే ఉత్కంఠ భరత ప్రయాణంఆహా ఓటీటీ లో ఈ చిత్రానికి పలువురు నుండి వస్తున్న ప్రశంసలు వెల్లువే అందుకు నిదర్శనం థ్రిల్లర్ చిత్రాలను ఆస్వాదించే వారికి ఈ సినిమా తప్పకుండా నచ్చే అవకాశం ఉంది.ఆహా లో ప్రదర్శింపబడుతున్న వీకెండ్ పార్టీ చిత్రంబి.జె క్రియేషన్స్ నిర్మాత: చేతన్, పాశంనరసింహారెడ్డిదర్శకుడు:అమరేందర్సంగీతం: సదా చంద్రసాహిత్యం (లిరిక్స్): చంద్రబోస్, కాసర్ల శ్యామ్, ఎడిటర్: వెంకట్ వేములకొరియోగ్రఫీ : సుచిత్రా చంద్రబోస్డి.ఓ.పి (సినిమాటోగ్రఫీ): రాము అద్దంకిన టీనటులు బాహుబలి ప్రభాకర్, గీత సింగ్,విజయ్, అక్షిత్, రమ్య నాని, రమ్య శ్రీ, ప్రియ, సిరి. లలిత రాజ్, రమణి సిద్ధి, శ్రీమణి, జయ నాయుడు, లక్ష్మి, బాహుబలి హరిశ్చంద్ర, శరత్ కుమార్, డిడి శ్రీనివాస్, కిట్టయ్య , ఫోటోగ్రఫీ రవళి, కే సుధారాణి

# కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి ఘన వీడ్కోలు







**పదవీకాలం ముగిసిన చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్‌కు ఘన సన్మానం**

**శాలువాలు, పూలమాలలతో సత్కరించిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి జూన్ 30**

కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ పదవీ విరమణ సందర్భంగా ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అదే సందర్భంగా పదవీకాలం ముగించుకున్న మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్‌లను టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కమిషనర్ బాలాజీ తన సేవా కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని ప్రశంసించారు. అలాగే చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ తమ పదవీకాలంలో ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. వీరంతా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో పిసిసి లేబర్ సెల్ నూతన నియామకాలు


**టి పి సి సి ఇంచార్జ్ సంగిశెట్టి జగదీశ్వర్ రావు చైర్మన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్ ల ఆదేశాలమేరకు నూతన నియామకాలు..**

**తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి జూన్ 30:**



మంగళ వారం రోజు టిపిసిసి రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి నివాసంలో నూతన నియామ కాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్ ల నేతృత్వంలో మాదాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షురాలుగా ఎన్ శ్రీజరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా శశిరేఖ, చందానగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలుగా నాజియా బేగం, మాదాపూర్ డివిజన్ సెక్రటరీలుగా మోహన్, చైతన్యలకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి చందానగర్ డివిజన్ అధ్యక్షురాలు పి.శాంత , ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు జి.రవి, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి , వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్ రావు , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు తీసుకున్న నాయకులు, నాయకురాళ్ళు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## కొత్తూరులో విద్యుత్ శాఖ ఉద్యోగి అనంతయ్యకు ఘన సన్మానించిన డీఈ శ్యాంసుందర్రెడ్డి, కొత్తూరు ఏడీఈ రవీందర్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 30**

కొత్తూరు మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏడీఈ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఆర్టిసన్ గ్రేడ్-4 ఉద్యోగి అనంతయ్యకు అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఈ రవీందర్ మాట్లాడుతూ, అనంతయ్య విద్యుత్ శాఖలో 17 సంవత్సరాల పాటు నిబద్ధతతో విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో ఆయన చూపిన క్రమశిక్షణ, సేవాభావం ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఈ శ్యాంసుందర్ రెడ్డి, ఏఈలు రమేష్ గౌడ్, ఈశ్వర్, శ్రీధర్, సాయికృష్ణ, సబ్ ఇంజనీర్ కృష్ణ, మానస, సాయికృష్ణ గౌడ్, సిబ్బంది రాజు బాసు, శేషు, తేజ, సురేష్, లింగం, మల్లేష్ తదితరులు పాల్గొని అనంతయ్యను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మక్తగూడ నుంచి శిల్పకళా వేదికలో రైతు భరోసా సభకు భారీగా తరలిన గ్రామ సర్పంచ్ శ్రీరాములు



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 30**

కొత్తూరు మండల పరిధిలోని మక్తగూడ గ్రామ సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి బయలుదేరారు.

ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీరాములు మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించే ఈ కార్యక్రమానికి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అందుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రైతు సంక్షేమానికి రేవంత్ సర్కార్ పెద్దపీట

**రైతు భరోసాపై సీఎం, ఎమ్మెల్యేకు జే సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 30**



రైతులకు ఎకరానికి రూ.6,000 చొప్పున రైతు భరోసా నిధులను విడుదల చేయడం తెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్ అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థికంగా ఎంతో ఊరటనిస్తోందని జే సుదర్శన్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చేగూరు సీపీఎల్-12 విజేతగా హైదరాబాద్ సన్‌రైజర్స్ మొదటి జట్టుకు బహుమతి అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,








హాజరైన మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ పాల్గొన్న చేగూరు గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం,

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 30

నందిగామ మండలంలోని చేగూరు గ్రామంలో 12 రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన సీపీఎల్-12 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. వెంకమ్మగూడ సర్పంచ్ గోర్లపల్లి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. మట్టిలో దాగి ఉన్న మాణిక్యాలను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తే నిజమైన విజయానికి నాంది అని పేర్కొంటూ, చేగూరు గ్రామంలో క్రీడా మైదానం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన హైదరాబాద్ సన్‌రైజర్స్ క్యాప్టెన్ యం భాస్కర్ గౌడ్, జట్టు ఛాంపియన్‌గా నిలిచి విన్నర్స్ ట్రోఫీతో పాటు రూ.30 వేల నగదు బహుమతిని అందుకుంది. ఢిల్లీ కెప్టెన్ ఎస్ శ్రీనివాస్ గౌడ్, జట్టు రన్నరప్‌గా నిలిచి ట్రోఫీతో పాటు రూ.20 వేల నగదు సొంతం చేసుకోగా, మూడో స్థానంలో నిలిచిన జట్టుకు ట్రోఫీతో పాటు రూ.10 వేల నగదు బహుమతి ప్రదానం చేశారు. విజేతలకు ప్రేక్షకులు ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, సర్పంచ్ మంకాల శ్రీశైలం, నందిగామ ఉపసర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, బుగ్గోనీగూడ సర్పంచ్ సాలయ్య, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్లు శ్రీ నర్సింలు, ధరూర్ సతీష్, మాజీ సర్పంచులు బియ్యని వీరేందర్ గౌడ్, కావలి కృష్ణ, కాంగ్రెస్ నాయకుడు గుండాల వేణుగోపాల్, బుగ్గ శ్రవణ్, వార్డు సభ్యులు మాన్క స్వాతి సురేష్, గునుగుర్తి రాజశేఖర్, పబ్బే పూజిత ప్రవీణ్, చేగుర్ మాజీ వార్డు సభ్యులు ఏం యాదగిరి గౌడ్, పబ్బే శ్రీశైలం, పబ్బే రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో అభివృద్ధికి మరో భారీ అడుగు.. రూ.5.20 కోట్ల పనులకు శంకుస్థాపన..

**అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పరామర్శ**

**సన్ వే ఓపస్, ప్రైడ్ పార్కు కాలనీల్లో సీసీ రోడ్లు, డివైడర్లు, ఫుట్‌పాత్‌లు, మంచినీటి పైపులైన్ల నిర్మాణానికి శ్రీకారం**

పటాన్చెరు :జూన్ 30 తెలుగు జ్యోతి

రిపోర్టర్ మన్నే ప్రసాద్






అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో అమీన్పూర్ డివిజన్‌లోని సన్ వే ఓపస్ మరియు ప్రైడ్ పార్కు కాలనీల్లో రూ.5.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి సంయుక్తంగా పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కాలనీల్లో ఆధునిక సీసీ రోడ్లు, డివైడర్లు, పాదచారుల కోసం ఫుట్‌పాత్‌లు, కొత్త మంచినీటి పైపులైన్లు నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తయిన అనంతరం రెండు కాలనీల్లో రవాణా సౌకర్యం, తాగునీటి సరఫరా, పాదచారుల భద్రత మరింత మెరుగుపడనుంది.

**ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే లక్ష్యం**

శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, అమీన్పూర్--పటాన్చెరు ప్రాంతంలోని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత ఆధారంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, పార్కులు, వీధి దీపాలు, మంచినీటి పైపులైన్లు వంటి మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

అమీన్పూర్ అభివృద్ధి ప్రస్థానం కొనసాగుతోంది

అమీన్పూర్‌ను గ్రామపంచాయతీ స్థాయి నుంచి మున్సిపాలిటీగా, ప్రస్తుతం నగరపాలక సంస్థ స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలను వేధించిన మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన విషయాన్ని ప్రస్తావిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

అమీన్పూర్, బీరంగూడ ప్రాంతాల్లో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

తుమ్మల పాండురంగా రెడ్డి: "ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రాధాన్యత మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తున్నామని తెలిపారు. అమీన్పూర్‌ను ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. దుర్గా నగర్ అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి పరామర్శ

అభివృద్ధి కార్యక్రమాల అనంతరం బీరంగూడ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన కుటుంబాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పరామర్శించారు.

బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రమాద ఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ప్రతి అపార్ట్మెంట్‌లో తప్పనిసరిగా అగ్నిప్రమాద నిరోధక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అపార్ట్మెంట్ యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.

**ప్రజల కష్టసుఖాల్లోనూ భాగస్వామ్యం**

మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. ప్రజాప్రతినిధుల బాధ్యత కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాదని, ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారికి ధైర్యం చెప్పడం కూడా తమ బాధ్యతేనని పేర్కొన్నారు.

**ప్రముఖుల పాల్గొనిక.**

అభివృద్ధి కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ ఉపేందర్, కొల్లూరు చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, బిజిలి రాజు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు చౌటకురి బాలరెడ్డి, కొల్లూరి యాదగిరి, చౌటకురి మహిపాల్ రెడ్డి, సునీత, కాలనీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సంక్షేమ సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అగ్నిప్రమాద బాధిత కుటుంబ పరామర్శ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీకాంత్, దుర్గా, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.. ఒకవైపు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే, మరోవైపు అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి వారికి భరోసా కల్పించడం ద్వారా ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మరోసారి చాటిచెప్పారు. అభివృద్ధి, మానవీయత రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తున్న నాయకత్వాన్ని స్థానికులు అభినందిస్తున్నారు.

## మదీనగూడ డివిజన్‌లో డ్వాక్రా మహిళలకు ఘనంగా ఉచిత చీరల పంపిణీ



తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి:జూన్ 30

తెలంగాణ ప్రభుత్వ మహిళా సంక్షేమ పథకాలలో భాగంగా 237 మదీనగూడ డివిజన్ పరిధిలోని డ్వాక్రా పొదుపు సంఘాల మహిళా సభ్యులకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ హాజరై, మహిళా లబ్ధిదారులకు స్వయంగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఆశ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి , యాదగిరి , సుదీష్ , రాజు , భగత్ , శ్రవణ్ , వీరేందర్ , గోపి , సిరీష , రవళి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అందరూ కలిసి కృషి చేస్తున్నారు.

## హఫీజ్‌పేట్ డివిజన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇంటింటి సర్వే



తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి,జూన్ 30:

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియపై ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి ఆల్వేన్ కాలనీలోని బూత్ నంబర్లు 211, 212 పరిధిలో అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు ((బి ఎల్ ఏ లు), బీఎల్వోలు (బి ఎల్ ఓ లు) పాల్గొన్నారు. స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్, కోటేశ్వర్ రావు, రవి గౌడ్‌లతో కలిసి బీజేపీ రాష్ట్ర నాయకులు మహేష్ యాదవ్ సర్వే కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతోందో పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి అర్హులైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, సరైన వివరాలను అందించాలని కోరారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి తమ వివరాలను సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో డ్రైనేజీ వ్యవస్థపై జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ సమగ్ర సమీక్ష






తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి:జూన్ 30:

శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఈరోజు సి ఎమ్ సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు కన్సల్టెంట్ ఎన్ సి పి ఈ ప్రతినిధులతో కలిసి జోన్ పరిధిలోని డ్రైనేజీ ప్యాటర్న్, ఫ్లో హైడ్రాలిక్స్‌పై విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జోన్‌లోని ప్రధాన మరియు అనుబంధ నాలాల ప్రస్తుత పరిస్థితి, నీటి ప్రవాహ సామర్థ్యంపై ఎన్ సి పి ఈ సమర్పించిన సాంకేతిక నివేదికను పరిశీలించారు. రుతుపవనాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. ప్రస్తుత డ్రైన్ల కెపాసిటీ, వాటర్ ఫ్లో వేగం, అవరోధాల తొలగింపుపై ఇంజనీరింగ్ విభాగానికి పలు సూచనలు చేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా స్టార్మ్ వాటర్ డ్రైన్ల అభివృద్ధి, మిస్సింగ్ లింక్‌ల పూర్తి కోసం డి పి ఆర్ తయారీ వేగవంతం చేయాలని ఎన్ సి పి ఈ ని ఆదేశించారు.

ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి జోన్‌లో వేగంగా జరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం ప్రాధాన్యత అని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, తక్షణ మరియు దీర్ఘకాలిక పనులను గుర్తించి టైమ్‌బౌండ్‌గా పూర్తి చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో సి ఈ శ్రీలక్ష్మి, ఎస్ ఈ శంకర్, ఈ ఈ లు, ఏ సి పి లు, డిప్యూటీ ఈ ఈ లు మరియు ఎన్ సి పి ఈ టెక్నికల్ టీమ్ పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# చాకలిదాని గుట్ట తండా, రంగాపూర్‌లో ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అవగాహన





పాల్గొన్న మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి జూన్ 30


కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు.
నందిగామ మండల పరిధిలోని చాకలిదాని గుట్ట తండా గ్రామ సర్పంచ్ గబ్రు చౌహాన్, రంగాపూర్ గ్రామ సర్పంచ్ గోవ అంజమ్మ కుమారుడు రవీందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పర్యటించి ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడంతో పాటు, ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ప్రజలకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, మండల అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్, ఉప సర్పంచ్‌లు రవీందర్ నాయక్, బస్వరాజ్, రంగాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు నవపేట్ శ్రీనివాస్ గౌడ్, కల్వకోల్ శిరీష శేఖర్ గౌడ్, జింకల రామచంద్ర, తోట అవినాష్, కావలి రాధమ్మ అంజయ్య, ఆకుల రాఘవేంద్ర, శ్రీరాములు, ఎస్ సత్యం, చాకలిదాని గుట్ట తాండ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కుర్ర శాంతి శ్రీను నాయక్, బుజ్జి శంకర్ నాయక్, పత్తి శీను నాయక్, నాగేష్ నాయక్, శ్రీను నాయక్, చాకలిదాని గుట్ట తాండ గ్రామ మాజీ సర్పంచ్ జే రాజు నాయక్, రంగాపూర్ మాజీ ఎంపీటీసీ నవపేట్ రవీందర్ గౌడ్, రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్, రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జింకల జంగయ్య యాదవ్, రాజు నాయక్, రూప్ సింగ్, శ్రీను నాయక్, లక్ష్మణ్ నాయక్, రవీందర్, పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి ఘన వీడ్కోలు










పదవీ విరమణ పొందిన కమిషనర్‌తో పాటు మాజీ చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానం

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 30

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది సహజమైన ప్రక్రియేనని, ఉద్యోగ జీవితంలో ప్రజలకు అంకితభావంతో సేవలందించిన వారు పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. మంగళవారం కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ పదవీ విరమణ సందర్భంగా, అలాగే మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు, శాలువాలతో వారిని సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాసేవలో పనిచేసే ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. ఉద్యోగ జీవితంలో సంపాదించిన గౌరవం, ప్రజల అభిమానమే నిజమైన గుర్తింపని పేర్కొన్నారు. కమిషనర్ బాలాజీ తన సేవా కాలంలో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ, గత ఐదేళ్ల పాలనలో ప్రజల సంక్షేమం, మున్సిపాలిటీ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యంగా పనిచేశామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకవర్గ సభ్యులు, అధికారులు సమష్టిగా కృషి చేశారని చెప్పారు. తమకు అన్ని విధాలా సహకరించిన ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కమిషనర్ బాలాజీ విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇచ్చారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారని ప్రశంసించారు. అలాగే మాజీ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ నేతృత్వంలోని పాలకవర్గం పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేసిందని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీనివాస్, జయమ్మ జనార్దన్ చారి, వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, కర్ణ శ్రీ సుదర్శన్ గౌడ్, బ్యాగరి ప్రసన్నలత యాదయ్య, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీఐ నర్సయ్య, వైద్యాధికారి దీప్తి, సర్పంచులు కొమ్ము కృష్ణ, అశోక్, మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ సిబ్బంది, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పదవీ విరమణ పొందిన కమిషనర్ బాలాజీకి, మాజీ పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ కాలనీ బస్టాండ్ కాపాడుకున్న కాలనీవాసులు



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 30

నిజాంపేట సర్కిల్ బాచుపల్లి పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ ఉమా హైట్స్ బిల్డింగ్ వారు దాని ముందర ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డు వేయడంతో రాజీవ్ గాంధీ నగర్ కాలనీ పెద్దలు దానిని అడ్డుకొని బస్టాండ్ గా ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల గా ఇక్కడ బస్ స్టాప్ ఉండేదని దానిని ఇక్కడ బిల్డింగ్ నిర్మిస్తున్న సమయంలో దానిని బిల్డర్ తొలగించారని ఆ స్థలంలో ఇప్పుడు బిల్డింగ్ వాసులు షెడ్డు వేసి కిరాయికి ఇవ్వడానికి ప్రయత్నిస్తుడంతో కాలనీవాసుల అందరం కలిసి దానిని అడ్డుకున్నమని తెలిపారు. ఆ స్థలంలో బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు, ఆర్టీసీ డిపోలో మెమరండం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు , మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ నెంబర్లు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# చేగూర్‌గ్రానూ -1990-2000 పూర్వ విద్యార్థుల స్నేహ సమ్మేళనం నేడు ఆప్యాయతల మధ్య ఉపాధ్యాయులకు ఘన సన్మానం



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 30

నందిగామ మండల పరిధిలోని చేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానూ)లో 1999--2000 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు స్నేహ సమ్మేళనాన్ని ఘనంగాఎ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోనున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందాన్ని పంచుకోనున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ఏవి దినేష్, వెంకటేష్ గౌడ్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, పాఠశాల అభివృద్ధికి భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఈ స్నేహ సమ్మేళనంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి 1999--2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది: మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి

పెంజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా దేశాల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 30





నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశాల రమేష్

పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత గుర్తింపు, ప్రాధాన్యం ఉంటుందని మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు. మంగళవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేశాల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షుడిగా ఎస్కే నిజుద్దీన్, గౌరవ అధ్యక్షుడిగా మంగలి అనిల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శిగా కుమ్మరి బాలకృష్ణ, సహ కార్యదర్శిగా బ్యాగరి సుమన్, ప్రచార కార్యదర్శిగా డీజే విజయ్, కోశాధికారిగా ఎం. నవీన్ రెడ్డిలను ఎంపిక చేశారు. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసిన నాయకులు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కమిటీ సభ్యులు చురుకుగా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దేశాల రమేష్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి కార్యకర్తను కలుపుకుని ముందుకు సాగుతానన్నారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్‌తో పాటు పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి రమేష్, మామిడి ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# సిగాచి విషాదానికి ఏడాది... బాధితులకు న్యాయం ఎక్కడ?








**పాశమైలారంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమరవీరులకు నివాళులు**

**ప్రభుత్వ హామీలు అమలు చేయాలని మాద్రి పృథ్వీరాజ్ డిమాండ్**

పటాన్‌చెరు, జూన్ 30 (తెలుగు జ్యోతి):

రిపోర్టర్ మన్నే ప్రసాద్

సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదానికి నేటితో ఏడాది పూర్తయినా, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదని భారత రాష్ట్ర సమితి నాయకులు మాద్రి పృథ్వీరాజ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

సోమవారం పాశమైలారం బీపీఎల్ కూడలిలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటించారు.

**అనుమతి నిరాకరణపై ప్రభుత్వంపై విమర్శలు**

ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల జ్ఞాపకార్థం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడం బాధాకరమని విమర్శించారు. "బాధిత కుటుంబాల పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతోంది. ప్రజాస్వామ్యబద్ధంగా నివాళులర్పించే కార్యక్రమానికే అనుమతి ఇవ్వకపోవడం దురదృష్టకరం" అని అన్నారు.

**అడ్డంకులు సృష్టించినా నివాళులు ఆగలేదు**

ప్రభుత్వం అనుమతి నిరాకరించినప్పటికీ, సభ జరగాల్సిన ప్రదేశానికి సమీపంలోనే అమరవీరులైన కార్మికులకు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు తెలిపారు."ప్రభుత్వం అడ్డుకున్నా మా కార్యక్రమం ఆగదు. బాధితుల కోసం మా గొంతు ఎప్పటికీ మూగబోదు. వారి న్యాయం కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటాం" అని స్పష్టం చేశారు.

**ఏడాది గడిచినా హామీలు ఎక్కడ?**

ప్రమాదం జరిగి ఏడాది పూర్తయినా అనేక కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని, ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదని పృథ్వీరాజ్ ఆరోపించారు. "ప్రమాదంలో కుటుంబ పెద్దలను కోల్పోయిన ఎన్నో కుటుంబాలు నేటికీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన సహాయం కాగితాలకే పరిమితమైంది. ప్రతి బాధిత కుటుంబానికి పూర్తి పరిహారం, హామీ ఇచ్చిన ఉద్యోగాలు వెంటనే కల్పించాలి. న్యాయం జరిగే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని హెచ్చరించారు.

**పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

## చర్ల గోపులారం లో ఇంటింటికి మొక్కల పంపిణీ చేసిన నాయకులు.



తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 30 సంగారెడ్డి తెలుగు జ్యోతి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం చర్ల గోపులారంలో హోమ్ సీడ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్రభుత్వం సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ డైరెక్టర్, మరియు ప్రమీల పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మయ్య, నాయకులు జి సతీష్, జి రాములు యాదవ్ పంచాయతీ వార్డు సభ్యులు, జి హేమలత, జి నవీన్, నాయకులు, డీ విద్యానందం, ఎం కిష్టయ్య, గ్రామ ప్రజలు కిందికి విల్సన్, కిందికి సామెల్, కిందికి ఏసేపు, చాకలి లక్ష్మయ్య, కె రత్నయ్య, జి ప్రభు, చిన్న ఆశయ, కిన్నింటి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార కేసులో నిందితుడి అరెస్ట్

**పటాన్‌చేరు పోలీసుల చర్య..**

**న్యాయస్థానం ఆదేశాలతో జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు**

పటాన్‌చెరు:జూన్ 30 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

మహిళపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడిని పటాన్‌చెరు పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, 2025 సంవత్సరంలో తనకు వరుసకు మరదలు అయ్యే మహిళను ఆమె భర్త గురించి అసత్య ప్రచారం చేస్తూ మోసపూరితంగా నమ్మించి, అనంతరం బలవంతంగా అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడు గుడపాటి పాండురంగారావు (38), ఆర్‌సీ పురం నివాసిని పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ అధికారులు మాట్లాడుతూ, మహిళలపై జరిగే నేరాల పట్ల పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యతతో విచారణ చేపడుతుందని, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందిస్తున్నామని పేర్కొన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

**రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న తూర్పు నిర్మల జగ్గారెడ్డి. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**

**సంగారెడ్డి జిల్లాలో 2.42. 753 మంది రైతులకు లబ్ధి.**

**రూపాయలు,125.83 కోట్ల ఆర్థిక సాయం విడుదల.**

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 30

సంగారెడ్డి తెలుగు జ్యోతి ప్రతినిధి.





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా వానకాలంబి2026 వాయిదా తొలి విడత నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డి పల్లె లోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో తూర్పు నిర్మల జగ్గారెడ్డి టీజీఐఐసి చైర్ పర్సన్ మరియు జిల్లా కలెక్టర్ ప్రతి జైన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ విడత లో భాగంగా సంగారెడ్డి జిల్లాలో రెండు ఎకరాల వరకు వ్యవసాయ భూమి కలిగిన 2, 42, 753, మంది అర్హులైన చిన్న సన్న కారు రైతులకు 125.83 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది ఈ నిధులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమకాలు ఉన్నాయి. ఈ సందర్భంగా తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, వానకాలం సాగు పనులు మొదలవుతున్న తరుణంలో రైతులకు పెట్టుబడి సాయం అందించడం అర్షనీయమన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, జిల్లాలోని రైతులకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.

**పారదర్శకంగా నిధులు జమ జిల్లా కలెక్టర్**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అర్హులైన 2, 42 .లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, రైతులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ జి రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లాస్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాజేశ్వరరావు దేశ్ పాండే.



తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 30
సంగారెడ్డి ప్రతినిధి.

హైదరాబాద్ ఘట్కేసర్ ఔషపూర్ రాక్ ఎంక్లేవ్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు అధ్యక్షతన బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశానికి అతిథులుగా జాతీయ అధ్యక్షులు సి నితిన్ నబీన్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే.

# వరల్డ్ డాక్టర్స్ డే

**వరల్డ్ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ రఘుపతి జాదవ్ గారు వెన్ను నొప్పి గల కారణాలు మరియు దానికి పరిష్కారాల గురించి కింద వివరించినారు**

తెలుగు జ్యోతి జూన్ 30 హైద్రాబాద్






వెన్నునొప్పి సమస్యలు - ప్రధాన కారణాలు

1. డిస్క్ జారడం వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్ బయటకు వచ్చి నరాలపై ఒత్తిడి తెస్తుంది. నడుము నుండి కాలు వరకు నొప్పి, తిమ్మిరి వస్తుంది.

2. సర్వైకల్ స్పాండిలైటిస్ మెడ వెన్నుపూసల్లో అరుగుదల. కంప్యూటర్, మొబైల్ ఎక్కువ వాడే వారిలో సాధారణం. మెడ నొప్పి, తలనొప్పి, కళ్లు తిరగడం.

3. స్కోలియోసిస్ వెన్నెముక పక్కకు వంకర తిరగడం. టీనేజ్‌లో ఎక్కువగా కనిపిస్తుంది. భుజాలు ఒకవైపు ఎత్తుగా ఉంటాయి. 4. ఆస్టియోపోరోసిస్ ఎముకలు గుల్లబారడం. 50 ఏళ్లు దాటిన మహిళల్లో ఎక్కువ. చిన్న దెబ్బకే వెన్నుపూస విరిగే ప్రమాదం.

5. నడుము బెణుకు తప్పుడు భంగిమ, బరువులు ఎత్తడం, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కండరాలు పట్టేయడం. ఎందుకు పెరుగుతున్నాయి?

- **ఒకే చోట కూర్చోవడం:** ఉద్యోగాలు, ఆన్‌లైన్ క్లాసులు వల్ల 8-10 గంటలు కదలకుండా కూర్చోవడం
- మొబైల్ వాడకం: మెడ వంచి గంటల కొద్దీ ఫోన్ చూడడం - "టెక్స్ట్ నెక్" - వ్యాయామం లేకపోవడం: పొట్ట, నడుము కండరాలు బలహీనంగా మారడం
- ఊబకాయం: ప్రతి అదనపు కిలో బరువు వెన్నెముకపై 4 కిలోల భారం వేస్తుంది - విటమిన్ ఐ లోపం: ఎండ తగలకపోవడం, పాలు, ఆకుకూరలు తక్కువ తినడం

**నివారణ - పరిష్కారాలు**

1. భంగిమ మార్చుకోండి

కూర్చున్నప్పుడు నిటారుగా ఉండాలి. కంప్యూటర్ స్క్రీన్ కంటి లెవెల్‌లో ఉంచుకోవాలి. ప్రతి 45 నిమిషాలకు 2 నిమిషాలు లేచి నడవాలి.

2. రోజూ వ్యాయామం నడక, ఈత, యోగా చాలా మంచివి. భుజంగాసనం, సేతు బంధాసనం, మర్జార్యాసనం వెన్నుకు బలాన్నిస్తాయి. 3. బరువు అదుపులో ఉంచుకోండి ఆహారంలో చిరుధాన్యాలు, రాగులు, పాలు, పెరుగు పెంచండి. 4. ఎండలో ఉండండి రోజూ 20 నిమిషాలు ఎండలో ఉంటే విటమిన్ ఐ దొరుకుతుంది. 5. వైద్యం 2 వారాలకు మించి నొప్పి ఉంటే వెంటనే ఆర్థోపెడిక్ డాక్టర్‌ను కలవాలి. ఫిజియోథెరపీతో చాలా కేసులు తగ్గుతాయి. ఆపరేషన్ చివరి మార్గం మాత్రమే.

**ఆర్టికల్ కోసం హెడ్‌లైన్స్**

"వంగిన మెడలు - వంగిపోతున్న వెన్నుముకలు"
"నడుము నొప్పిని లైట్ తీసుకోవద్దు: వైద్యుల సూచన"
"యువతను వేధిస్తున్న సర్వైకల్ స్పాండిలైటిస్"

## రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

**సీఎంకు, ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు**

షాద్ నగర్ ప్రతినిధి జూన్ 30



రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద నేటి నుంచే రైతుల ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను ప్రారంభించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా కోటిన్నర ఎకరాలకు సుమారు రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్న ప్రభుత్వం, తొలి విడతలో 41.37 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,482.02 కోట్లను జమ చేయడం రైతాంగానికి ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు, రైతుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి తీసుకుంటున్న చర్యలు వ్యవసాయ రంగానికి మరింత బలాన్నిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# పదవీ విరమణ సేవలకు ఘన సత్కారం







**తెలుగు జ్యోతి జూన్ 30 హైద్రాబాద్ :** టీజీఎస్పీడీసీఎల్ ఐ/సీ చీఫ్ ఇంజనీర్ టి.ఆర్. చంద్రమోహన్‌కు భావోద్వేగ వీడ్కోలు సభ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయం హెచ్ఆర్‌డీ ఓ ట్రైనింగ్ విభాగం ఐ/సీ చీఫ్ ఇంజనీర్ టి.ఆర్. చంద్రమోహన్ పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభ హృదయాన్ని హత్తుకునేలా, అత్యంత ఘనంగా జరిగింది. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, మాజీ అధికారులు, సహోద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.దశాబ్దాల పాటు విద్యుత్ రంగ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన టి.ఆర్. చంద్రమోహన్ సేవలను వక్తలు విశేషంగా ప్రశంసించారు. పరిపాలనా సామర్థ్యం, క్రమశిక్షణ, నిజాయితీ, సిబ్బందిపట్ల ఆప్యాయత, సేవా దృక్పథంతో ఆయన అందరికీ ఆదర్శప్రాయ అధికారిగా నిలిచారని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి, హెచ్ఆర్‌డీ విభాగ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.

పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు, వ్యక్తిగత జీవితానికి ఇది ఒకకొత్తఆరంభమనిపలువురువక్తలుఅభిప్రాయపడ్డారు.

ఉద్యోగ జీవితమంతా నిబద్ధతతో విధులు నిర్వర్తించిన చంద్రమోహన్ భవిష్యత్తు జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా,విజయవంతంగాకొనసాగాలనిఆకాంక్షించారు .ఈ సందర్భంగా టి.ఆర్. చంద్రమోహన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి జ్ఞాపికలను బహూకరించారు. సహోద్యోగులు ఆయనతో గడిపిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. సభ ఆప్యాయత, అనుబంధం, గౌరవం, కృతజ్ఞతలతో నిండిపోయింది. సన్మానానికి స్పందించిన టి.ఆర్. చంద్రమోహన్ మాట్లాడుతూ, తన ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహోద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన గౌరవాన్ని జీవితాంతం మరిచిపోలేనని, విద్యుత్ శాఖ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్‌కు చెందిన పలువురు చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్లు, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొని టి.ఆర్. చంద్రమోహన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేవంత్ రెడ్డిపై విషప్రచారం మానుకోవాలి

## కాంగ్రెస్ నాయకులు.. రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్



**సూర్యాపేట జిల్లా :** నల్గొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ప్రజల నుంచి లభించిన విశేష ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ, నల్గొండ సభ విజయవంతం కావడంతో రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకత్వం భయాందోళనకు గురైందన్నారు. అందుకే ప్రజల దృష్టి మరల్చేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రిని విమర్శించే ముందు తన రాజకీయ చరిత్రను పరిశీలించుకోవాలని సూచించారు. తన హయాంలో మట్టి మాఫియా, ఇసుక మాఫియాలకు అండగా నిలిచి కోట్ల రూపాయల దోపిడీ జరిగిందనే ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, పోలీసు శాఖ అధికారుల నుంచి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు. దళిత బంధు పథకం అమలులో లబ్ధిదారుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలను ప్రజలు మర్చిపోలేదని పేర్కొంటూ, ఆ ఆరోపణలు అసత్యమైతే బహిరంగంగా సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. వైన్ షాపుల కేటాయింపుల్లో బినామీల ద్వారా సిండికేట్‌లు ఏర్పాటు చేసి భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై కూడా మాజీ ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. కోదాడ ఖమ్మం క్రాస్‌రోడ్డు వద్ద కోట్ల రూపాయల విలువైన ఆస్తి కబ్జా ఆరోపణలపై కూడా బొల్లం మల్లయ్య యాదవ్ ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఇతరులపై విమర్శలు చేసే ముందు తనపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వాలని అన్నారు. తన హయాంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికలు, ఎంపీపీ, సొసైటీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షుల నియామకాల కోసం డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం కేసీఆర్, కేటీఆర్ వద్ద ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రజలకు వెల్లడించే ధైర్యం మాజీ ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. ఇతరులపై ఆరోపణలు చేసే ముందు తన రాజకీయ ప్రయాణానికి సంబంధించిన వాస్తవాలను ప్రజలకు చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకున్నారని చేస్తున్న ఆరోపణలకు ఒక్క ఆధారం కూడా లేదని పేర్కొన్న వారు, నిజంగా ఆధారాలు ఉంటే ప్రజల ముందుకు తీసుకురావాలని, లేకపోతే అబద్ధపు ప్రచారాన్ని వెంటనే నిలిపివేసి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలతో రాజకీయాలు చేసే బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ అన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగానూ, చట్టపరంగానూ గట్టిగా ఎదుర్కొంటుందని వారు స్పష్టం చేశారు.

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఇంచార్జ్‌లతో సమీక్షా సమావేశం



**గోదావరిఖని:** భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మంగళవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంచార్జ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఇంటికి చేరుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు, ఇంచార్జ్‌లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన పత్రాల సేకరణలో ప్రజలకు సహకరించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో, గ్రామాల్లో రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డివిజన్, గ్రామాల ఇంచార్జ్‌లు తమ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సమావేశం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాబాట కార్యక్రమంలో విద్యుత్ భద్రతపై విస్తృత అవగాహన




**హుజురాబాద్ :** హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్ టౌన్ సెక్షన్‌లో మంగళవారం నిర్వహించిన 'ప్రజాబాట' కార్యక్రమంలో విద్యుత్ భద్రతపై వినియోగదారులు, వ్యవసాయదారులకు విస్తృత అవగాహన కల్పించామని కరీంనగర్ డీఈ (టెక్నికల్ అండ్ సేఫ్టీ) శ్రీ ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగి 'వన్ మినిట్ సేఫ్టీ' సూత్రాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి పని ప్రారంభించే ముందు ప్రమాదాలను అంచనా వేసి, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని వివరించారు. వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా ఫ్యూజ్‌లు మార్చేందుకు ప్రయత్నించవద్దని, ఏవైనా లోపాలు తలెత్తినప్పుడు వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్కు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ మోటార్లకు అదనపు లోడ్లు ఉపయోగిస్తున్న రైతులు 5 హెచ్‌పీ నుంచి 7.5 హెచ్‌పీ వరకు అదనపు లోడ్లను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించుకోవాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా, విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, ప్రమాదాల నివారణ లక్ష్యంగా పొడవైన విద్యుత్ లైన్లపై మధ్య స్తంభాల ఏర్పాటు, దెబ్బతిన్న షార్ట్ పోల్స్ మార్పిడి, వదులుగా ఉన్న వైర్ల (లూజ్ స్పాన్లు) సరిదిద్దడం, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ స్తంభాల ప్లింత్‌లను ఎత్తు పెంచడం, వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రజల భాగస్వామ్యంతో విద్యుత్ భద్రతను మరింత బలోపేతం చేసి, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే టీజీఎన్‌పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏఈ (ఆపరేషన్), ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు

## పాషా మైలారం సిగాచి బాధితులకు కోటి నష్టపరిహారం చెల్లించాలి.

సంగారెడ్డి బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 30 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు పాషామైలారం సిగాచి పరిశ్రమ ప్రమాదం యాజమాన్యం యొక్క నిర్లక్ష్యానికి 54 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మరో 28 మంది కార్మికులు తీవ్ర గాయాలపాలై జీవచ్ఛవాలుగా పడినారని అన్నారు. ఇంత జరిగినా యాజమాన్యంలో కదిలిక లేకపోవడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి రూపాయల నష్టపరిహారం ఇప్పిస్తానని ప్రకటించారు. నేటికీ ఘటన జరిగి ఏడాది అయినా పూర్తి నష్టపజరం అంద లేదని అన్నారు. బాధితులకు 42 లక్షల వరకు, గాయపడ్డ కార్మికులకు 3, నుంచి 5, లక్షలు అందినాయి తప్ప పూర్తి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఇంకా ఒక్కొక్క కార్మికునికి అరకోటికి పైనే నష్ట పరిహారం రావాలని అన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని బాధితులకు పూర్తి నష్టపరిహారం ఇప్పించాలని, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి శాసన సభ్యులు చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. జూన్ 30, 2025 పటాన్చెరు పారిశమిక చరిత్రలో ఒక చీకటి రోజు అన్నారు. కూటికోసం, కూలి కోసం వలస వచ్చి సి గాచి పరిశ్రమలో పనిచేస్తున్న 54 మంది పేద కార్మికులు సజీవ దహనమైన దుర్దినము అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంత్రణ పర్యవేక్షణ వైఫల్యం సి గాచి కంపెనీ నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక కార్మికులకు నివాళులు ఆర్పిస్తున్నమన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెరుగుతున్న రౌడీయిజం, గుండాయిజం

**వికారాబాద్ :** వికారాబాద్ నియోజకవర్గంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రౌడీయిజం, గుండాయిజం పెరిగిపోతోందంటూ స్థానిక బిజెపి నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల కరీంపూర్ గేట్ సమీపంలో జరిగిన ఒక ఘటనను గురించి, గ్రామానికి సర్పంచ్‌గా ఉన్న బీర్ల రాజు పైనే కొందరు రౌడీ షీటర్లు కత్తులతో దాడికి తెగబడ్డారని బిజెపి నాయకుడు ఆరోపించారు. బాధిత సర్పంచ్ బీర్ల రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు కొందరు పాత వీడియోలను అడ్డం పెట్టుకుని మండల నాయకులపై ఒత్తిడి తెస్తున్నారని, తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించేందుకు కుట్రలు పన్నారని ఆరోపించారు. అంతేకాకుండా, తాను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన సమయంలో కూడా కాంగ్రెస్ నాయకుల నుంచి పోలీసులకు ఫోన్ కాల్స్ వస్తూనే ఉన్నాయని, దీనివల్ల పోలీసులు తన ఫిర్యాదును సక్రమంగా తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు.?తనపై జరిగిన దాడిని తారుమారు చేసి, తానే కత్తులు తెచ్చినట్లుగా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి రౌడీలను, గుండాలను ప్రోత్సహిస్తే అది ఆ పార్టీకే నష్టమని ఆయన హెచ్చరించారు.

## గజ్వేల్ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిపి రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట :** గజ్వేల్ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సిపి రష్మీ పెరుమాళ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కల్పించిన సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను సిపి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి, కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై సూచనలు చేశారు. పోలీస్ కార్యాలయాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటంతో పాటు, సిబ్బందికి అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన సిపి. సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను సందర్శించాలని , సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సిఐ రవిరాజు కి సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని,అదేవిధంగా సిద్దిపేట సురక్ష నేత్ర లో భాగంగా సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నర్సింలు,సిఐ రవిరాజు,ఎస్సైలు ఆరోగ్యం, రఘుపతి, కృష్ణ రెడ్డి, యోనుస్ ఖాన్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 64 ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే క్లియర్ చేయాలి.. విద్యార్థుల ఆందోళన!

**హైదరాబాద్ :** తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 8 వేల కోట్ల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త కళాశాలల బహిష్కరణ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభించిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు గుజ్జ సత్యం అధ్యక్షతన నిర్వహించిన ఈ ఆందోళనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొని ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కొత్తపేట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది ప్రభుత్వ దయాదాక్షిణ్యం కాదని, రాజ్యాంగబద్ధమైన విద్యా అవకాశాలను కల్పించే సామాజిక న్యాయ పథకమని స్పష్టం చేశారు. వేలాది మంది పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థుల భవిష్యత్తు ఈ పథకంపై ఆధారపడి ఉందని, అయినప్పటికీ ప్రభుత్వం నిధుల విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత బాధాకరమన్నారు. ఇప్పటికే కళాశాలలకు వేల కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోవడంతో అనేక విద్యాసంస్థలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని, మరోవైపు విద్యార్థులు ఫీజుల పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను హక్కుగా గుర్తించిన ప్రభుత్వం, అదే హక్కు అమలులో మాత్రం వెనుకడుగు వేయడం విరుద్ధమైన వైఖరని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన చర్యలు

# ఏముందో అదే చెబుతా... చెప్పిందే చేస్తా

-మొదటిపేజీ తరువాయి

సాయం విడుదల సందర్భంగా నిర్వహించిన రైతు భరోసా సభలో సీఎం ప్రసంగించారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ మళ్లీ వస్తాడని ఇద్దరు పిల్ల రాక్షసులు చెబుతున్నారని.. ఆయన రావడం వల్ల ఆ కుటుంబానికే ఉపయోగం తప్ప ప్రజలకు ఒనగూరేదేముందని సీఎం ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్ తరహాలో తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ నాయకులు చెబుతున్నారని.. అయితే బెంగాల్‌లో అధికారంలోకి రావడానికి బీజేపీకి 15 ఏళ్లు పట్టిందని.. ఇక్కడ కూడా అలాగే వేచి ఉండాలని ఎద్దేవా చేశారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్య అంశమని చెప్పారు. రైతుల కోసం ప్రతినెలా రూ. 6 వేల కోట్ల చొప్పున గత 30 నెలల్లో రూ. 1.75 లక్షల కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి పంటా కాళేశ్వరం నీళ్లతోనే పండుతోందని బీఆర్ఎస్ నేతలు చెప్పుకొనే వాళ్లని.. కానీ మూడేళ్లుగా అక్కడి నుంచి చుక్క నీరు రాకపోయినా తెలంగాణ రైతులు 2 కోట్ల 80 లక్షల టన్నుల ధాన్యం ఎలా పండించారో చెప్పాలని సీఎం ప్రశ్నించారు. ఫాంహౌస్‌లో వరి పండించి క్వింటా రూ. 4,200కు అమ్ముకున్నాయన వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టారని విమర్శించారు.

**కేసీఆర్ మళ్లీ వస్తాడా... ఎందుకు?**

ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో అయిన అప్పు రూ. 69 వేల కోట్లు అయితే, పదేళ్లలో కల్వకుంట్ల కుటుంబం రూ. 7 లక్షల కోట్లకుపైగా అప్పు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు కూడా విడతలవారీగా ఇచ్చారని.. బడి పిల్లల భోజన బిల్లులు, యూనిఫాం బిల్లులు, స్వయం సహాయక సంఘాల బకాయిలు, సర్పంచుల బిల్లులు... ఇలా ఏ ఒక్కటీ చెల్లించకుండా వెళ్లిపోయారని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు అయిందో లేదో అప్పుడే దిగిపోవాలంటున్నారని.. అడగగానే దిగిపోవడానికి తాము గడీల ముందు బానిసలమా? అని సీఎం ప్రశ్నించారు. 'కేసీఆర్ మళ్లీ వస్తే ప్రజలకు ఏం చేస్తడు. ప్రజలకేం ఇచ్చిండని వస్తడు? మొగుడు పెళ్లాలు మాట్లాడుకునే మాటలు వినడానికా? రైతు బజార్లు తీసుకురావాల్సింది పోయి బెల్టు షాపులు తీసుకొచ్చారు. రాష్ట్రంలో తాగుడు సంస్కృతిని పెంచారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. దళితులకు 3 ఎకరాల చొప్పున భూపంపిణీ ఇవ్వలేదు. రూ. లక్ష చొప్పున రైతులకు రుణమాఫీ చేయలేదు. మేం సంసారాల్లో చిచ్చుపెట్టే తప్పుడు రాజకీయాలు చేయం. ఫోన్ ట్యాపింగ్ లాంటి పనులు మా ప్రభుత్వంలో ఉండవు'అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**మోదీ వచ్చి మోరీ తీస్తడా?**

'తెలంగాణలో కూడా మోదీ పాలన వస్తదని బీజేపీ నేతలు అంటున్నారు. అయినా మోదీ వచ్చి మోరీ తీస్తాడా? ప్రతి పేదవాడి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని మోదీ చెప్పారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ లెక్కన 12 ఏళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు రావాలి. ఎక్కడ ఉన్నాయి ఆ ఉద్యోగాలు? తెలంగాణలో బండి సంజయ్, కిషన్‌రెడ్డికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవు'అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



**ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్**

'ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్. వై.ఎస్. రాజశేఖరరెడ్డి పాదయాత్రలో రైతుల కష్టాలు చూసి అధికారంలోకి వచ్చిన రోజే ఉచిత విద్యుత్‌పై సంతకం చేశారు. రూ. 12 వేల కోట్ల విద్యుత్ బిల్లులను కూడా మాఫీ చేశారు. ఎవరైనా ఉచిత విద్యుత్ ఇచ్చామంటే ఉరికించి కొట్టేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు కూడా ఉచిత విద్యుత్ కోసం గత 30 నెలల్లో రూ. 30 వేల కోట్లు వెచ్చించాం. ప్రతిపక్ష నాయకులు మూసీ అభివృద్ధి వద్దంటారు... మెట్రో వద్దంటారు... రీజనల్ రింగ్ రోడ్ వద్దంటారు... పొర్లు దండాలు పెట్టినా అభివృద్ధి పనులు ఆపం'అని రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు.

**పంట మార్పిడి తప్పనిసరి**

ఈసారి వర్షాలు తక్కువగా పడే అవకాశముందని శాస్త్రవేత్తలు చెబుతున్నందున వర్షాలను బట్టి రైతులు పంటలు వేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. 'మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను రైతు వేదికల్లో అందుబాటులో ఉంచాం. రైతులు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలు వేయాలి. పంట మార్పిడి చేయాలని శాస్త్రవేత్తలు చెప్పిన మాటలు నేను చెబితే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలు చెప్పుకుంటూ బతకాలనే శాపం బావబామ్మర్దులకు ఉన్నట్లుంది. అందుకే పోటీ పడి అబద్ధాలు చెబుతున్నారు. ఎవరేం చెప్పినా 9 రోజుల్లో రైతుభరోసా కింద రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తాం'అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**భూమి భరోసా కాదు... పంటకు భరోసా: మంత్రి తుమ్మల**

భవిష్యత్తులో పంట వేసిన వారికే రైతు భరోసా అందించనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఇది భూమి భరోసా కాదని, పంటకు ఇచ్చే భరోసా అని స్పష్టం చేశారు. పంటల మార్పిడి చేయాలని, ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు పప్పు దినుసులు పండించాలని కోరారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా, రైతు రుణమాఫీ, 24 గంటల ఉచిత విద్యుత్, రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు, వేగవంతమైన చెల్లింపులతో రైతుల జీవితాల్లో నమ్మకాన్ని నింపామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరితోపాటు రైతు వేదికల నుంచి జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు.

# ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ఏరోమార్ట్ హైదరాబాద్--2026 అంతర్జాతీయ ఏరోస్పేస్ & డిఫెన్స్ బిజినెస్ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ, "ప్రపంచ ఏరోస్పేస్ రంగం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణే కొత్త చిరునామా" అని స్పష్టం చేశారు. భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను నడిపిన వ్యక్తిగా ఏరోస్పేస్ రంగంలో నాణ్యత, ఖచ్చితత్వం ఎంత కీలకమో తనకు ప్రత్యక్ష అనుభవం ఉందన్నారు. "ఒక్క చిన్న విడిభాగం లోపం కూడా మిషన్ విజయాన్ని ప్రభావితం చేస్తుంది. అలాంటి అత్యున్నత ప్రమాణాలను తెలంగాణ పరిశ్రమలు నేడు విజయవంతంగా అందిస్తున్నాయి" అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడి హెలికాప్టర్‌కు అవసరమైన క్యాబిన్లు, అపాచీ యుద్ధ హెలికాప్టర్ల నిర్మాణ భాగాలు, ఎఫ్--16 యుద్ధ విమానాల రెక్కలు, ప్రపంచ ప్రఖ్యాత ఏరో ఇంజిన్ విడిభాగాలు, ఎంఆర్ఓ వ్యవస్థలు నేడు తెలంగాణలోనే తయారవుతున్నాయని మంత్రి తెలిపారు. "'మేడ్ ఇన్ తెలంగాణ' అనే ముద్ర ఇప్పుడు ప్రపంచ ఆకాశంలో గర్వంగా ఎగురుతోంది" అని పేర్కొన్నారు. స్పెయిన్‌కు చెందిన ఖూ ాావతీశీ, కెనడాకు చెందిన ఖీ+ ాావతీశీంజుఖిఎవ వంటి అంతర్జాతీయ దిగ్గజాలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. ఫ్రాన్స్, ఇటలీ సహా 25కిపైగా దేశాల కంపెనీలు ఏరోమార్ట్‌లో పాల్గొనడం తెలంగాణ అంతర్జాతీయ ప్రాధాన్యతను మరింత పెంచిందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే 1,500కు పైగా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సేవలందిస్తున్న ఎంఎస్ఎంఈలు పనిచేస్తున్నాయని, పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక పారిశ్రామిక పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, ప్లగ్-అండ్-ప్లే మౌలిక సదుపాయాలు రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి గమ్యస్థానంగా మార్చాయని చెప్పారు.




డీఆర్‌డీఓ, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, ప్రైవేట్ పరిశ్రమలు ఒకే నగరంలో ఉండటం హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని కల్పించిందన్నారు.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మారుతున్న ఐటీఐలు ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన యువతను తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు.

తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం గత కొన్నేళ్లుగా దాదాపు 30 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా, గత ఏడాది ఎగుమతులు 103 శాతం పెరిగి, రాష్ట్రానికి ఎన్నో దశాబ్దాలుగా అగ్రగామిగా ఉన్న ఔషధ రంగాన్నే అధిగమించడం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక స్వర్ణ అధ్యాయమని మంత్రి పేర్కొన్నారు.


రాష్ట్ర ప్రభుత్వం విమానయాన రంగ విస్తరణకు చారిత్రక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు.

వరంగల్ విమానాశ్రయానికి వచ్చే నెలలో శంకుస్థాపన, ఆదిలాబాద్‌లో పౌర-సైనిక అవసరాలకు అనువైన ఎయిర్‌ఫీల్డ్, కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో కేంద్ర ఆమోదం లభించనున్నాయని తెలిపారు.

ఈ మూడు కేంద్రాలు భవిష్యత్తులో విమాన మరమ్మత్తు, విమాన తయారీ, రక్షణ పరిశ్రమలకు భారీ అవకాశాలను తెరవనున్నాయని చెప్పారు. ప్రపంచ ఏరోస్పేస్ దిగ్గజాలను ఉద్దేశించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "మీ తదుపరి తయారీ కేంద్రం తెలంగాణ కావాలి. మీ తదుపరి పెట్టుబడి హైదరాబాద్‌లో ఉండాలి. తెలంగాణ ప్రభుత్వం మీకు అనుమతులు ఇచ్చే ప్రభుత్వం మాత్రమే కాదు... మీ విజయానికి భాగస్వామిగా నిలిచే ప్రభుత్వం" అని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల నుంచి అధికార యంత్రాంగం వరకు పెట్టుబడిదారులకు 24 గంటలూ అందుబాటులో ఉంటామని, పరిశ్రమల స్థాపన, విస్తరణలో ప్రతి అడుగులోనూ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. "ఏరోమార్ట్ హైదరాబాద్--2026 కేవలం ఒక పారిశ్రామిక సదస్సు కాదు... ప్రపంచ ఏరోస్పేస్ పటంలో తెలంగాణ శాశ్వత స్థానాన్ని ఖరారు చేసే చారిత్రక వేదిక" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## వరంగల్ కొత్త మాస్టర్ ప్లాన్

**వరంగల్ :** గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో రాబోయే కొత్త మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ ప్రతిపాదనలపై స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇన్వెస్టర్లలో ప్రస్తుతం తీవ్ర చర్చ నడుస్తోంది. నగరాభివృద్ధి సంస్థ కుడా ప్రతిపాదిస్తున్న నూతన మాస్టర్ ప్లాన్ మార్పుల తాలూకు లీకేజీలు, ఊహాగానాలు మార్కెట్ వర్గాల్లో ఒక రకమైన ఉత్కంఠను రేపుతున్నాయి. ప్రభుత్వం అధికారికంగా తుది ప్లాన్‌ను ప్రకటించక ముందే వేర్వేరు జోన్లపై వస్తున్న లీకేజీల వల్ల రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుతానికి వేచి చూసే ధోరణిని అవలంబిస్తోంది.ఈ తాజా పరిణామాలతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఓపెన్ ప్లాట్ల కొనుగోళ్లు తాత్కాలికంగా మందగించాయి. వ్యవసాయ జోన్ ఎటు మారుతుంది? గ్రీన్ జోన్, కమర్షియల్, రెసిడెన్షియల్ జోన్ల సరిహద్దులు ఎక్కడ ఖరారవుతాయి? అనే విషయాలపై స్పష్టత లేకపోవడంతో కొనుగోలుదారులు వెనకడుగు వేస్తున్నారు. ఏ ఒక్క జోన్ తారుమారైనా తాము పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి చిక్కుల్లో పడుతుందనే అయోమయంతో ఇన్వెస్టర్లు, అటు నాలా కన్వర్షన్ అనుమతుల కోసం ఎదురుచూస్తున్న రియల్టర్లు తమ కొత్త వెంచర్ల లాంచింగ్‌లను కొద్దిరోజుల పాటు హోల్డ్‌లో పెట్టారు.ఔటర్ పరిసరాల్లో ఈ విధమైన నిస్తేజం కనిపిస్తున్నప్పటికీ, వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఏరియాల్లో మాత్రం స్థిరాస్తి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. నగర నడిబొడ్డున , ఐఆర్ఆర్ కనెక్టివిటీ ఉన్న ప్రధాన లేఅవుట్లలో ఎలాంటి జోనింగ్ భయాలు లేకపోవడంతో గజం ధరలు యథాతథంగా ఉన్నాయి. పైగా, భవిష్యత్తులో మాస్టర్ ప్లాన్ అమలులోకి వస్తే నగర కేంద్రంలో కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ మరింత పెరుగుతుందనే అంచనాతో ఇన్నర్ ఏరియాల్లో ఉన్న బిట్లను దక్కించుకోవడానికి కొందరు మదుపరులు ఇప్పటికీ ఆసక్తి చూపిస్తున్నారు.ఈ గందరగోళానికి తెరపడాలంటే ప్రభుత్వం త్వరితగతిన కొత్త మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్‌ను అధికారికంగా విడుదల చేసి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని స్థానిక రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రతినిధులు కోరుతున్నారు. ప్లాన్‌పై పూర్తి స్థాయి పారదర్శకత వస్తేనే గ్రేటర్ వరంగల్ పరిధిలో మళ్లీ ప్లాట్ల క్రయవిక్రయాలు ఊపందుకుంటాయని, అక్రమ లేఅవుట్లకు అడ్డుకట్ట పడి మార్కెట్‌లో నమ్మకం పెరుగుతుందని వ్యాపారులు అంటున్నారు.



## రైతుల ఖాతాల్లో రూ.9,000 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చిన ప్రతి రైతు హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ప్రభుత్వం ఇదేనని అన్నారు. ఖరీఫ్ సీజన్ నుంచే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఏడు రకాల సన్న వడ్లకు బోనస్ అందిస్తామని ప్రకటించిన మంత్రి, రైతు పండించిన ప్రతి గింజకు విలువ పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ధాన్యం ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతు అనుకూల విధానాలు, సకాలంలో ధాన్యం కొనుగోలు, వేగంగా రైతుల ఖాతాల్లో చెల్లింపులు, నాణ్యమైన విత్తనాలు, సాగునీటి లభ్యత వంటి చర్యలతో తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో రైతు సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, 24 గంటల ఉచిత విద్యుత్, రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు, వేగవంతమైన చెల్లింపులతో రైతుల జీవితాల్లో నమ్మకాన్ని నింపామని చెప్పారు.

రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి రైతు సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.80 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని, ఇది దేశంలోనే రైతు సంక్షేమంపై అత్యధిక పెట్టుబడి పెట్టిన ప్రభుత్వాల్లో తెలంగాణను నిలబెట్టిందని తెలిపారు. "మాటలు కాదు... చేతలు. హామీలు కాదు... అమలు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత" అని మంత్రి పేర్కొన్నారు. రైతు కష్టానికి గౌరవం, పంటకు గిట్టుబాటు ధర, సాగుకు భరోసా, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగం కోసం ప్రతి నిర్ణయం తీసుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతు సంక్షేమం, రైతు గౌరవం, రైతు ఆర్థికాభివృద్ధే తమ ప్రభుత్వ పరమావధి అని మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సాదాబైనామా భూముల సమస్యకు చెక్

-మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం కోసం దరఖాస్తులను స్వీకరించింది. అయితే న్యాయపరమైన వివాదాలు, చట్టపరమైన అడ్డంకులు ఎదురుకావడంతో సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఏ మాత్రం ముందుకు సాగలేదు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అలాగే సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక నిబంధనలు రూపొందించింది.

**6 లక్షల మందికి నోటీసులు**

సాదా బైనామాల ద్వారా భూములు కొనుగోలు చేసిన వారిలో అర్హత కలిగిన చిన్న, సన్నకారు రైతులకు ఆ భూములపై చట్టబద్ధమైన హక్కులు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మందికి నోటీసులు జారీ చేయగా మిగిలిన నోటీసులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**అర్హులైన వారికి పట్టా పాస్‌బుక్‌లు**

సాదాబైనామా దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. అర్హత ఉన్న దరఖాస్తులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని ఇప్పటికే మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో గ్రామస్థాయిలో విచారణలు నిర్వహించి సంబంధిత భూములపై అభ్యంతరాలను స్వీకరించి, నిశితంగా పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి సెక్షన్ 13(బీ) ప్రక్రియ ద్వారా సంబంధిత భూములపై పట్టాదార్ హక్కులు కల్పిస్తారు.

**3 లక్షల మందికి పైగా పట్టాలు జారీ**

భూభారతి అమలులో భాగంగా సర్వే మ్యాప్ ఆధారిత రిజిస్ట్రేషన్ విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ప్రభుత్వం దానిని దశల వారీగా అన్ని జిల్లాలకు విస్తరించాలని నిర్ణయించింది. భూమి సర్వే, స్టాంపులు- రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డులను ఒకే వ్యవస్థలో సమన్వయం చేయడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 3.65 లక్షలకుపైగా పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు ప్రభుత్వ అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.

## గుర్రంగూడ ఫారెస్ట్ లో కేబీఆర్ తరహా ఎకో పార్కు..


**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర శివారులోని గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు తరహాలో అధునాతన ఎకో పార్కు ఏర్పాటుకు అటవీశాఖ పనులు ప్రారంభించింది. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకున్న అటవీ భూమిలో 142 ఎకరాల విస్తీర్ణంలో రూ.15 కోట్ల వ్యయంతో ఈ పార్కును నిర్మిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ఈ ఏడాది డిసెంబరు లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్‌లు, వాక్‌వేలు, ధ్యానమందిరాలతో పాటు సందర్శకుల రద్దీ నియంత్రణకు ఐదు ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేయనున్నారు.హైదరాబాద్ నగర శివారులోని గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో అత్యాధునిక హంగులతో సరికొత్త ఎకో పార్కు ఏర్పాటుకు అటవీశాఖ ముమ్మర కార్యాచరణ ప్రారంభించింది. బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కును తలపించేలా.. అన్ని రకాల అధునాతన సౌకర్యాలతో ఈ పార్కును రూపొందించనున్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు అధికారికంగా శంకుస్థాపన చేశారు.

అనంతరం అటవీశాఖ అధికారులు ఇందుకు సంబంధించిన ప్రతిపాదిత నివేదికను ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపించారు. సుమారు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ఎకో పార్కు పనులను ఈ ఏడాది డిసెంబరులోపే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు గడువుగా నిర్దేశించుకున్నారు.గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్ మొత్తం 424 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా.. అందులో 142 ఎకరాలను ప్రత్యేకంగా ఎకో పార్కు అభివృద్ధి కోసం కేటాయించారు. ఈ పార్కులో సందర్శకుల కోసం సైక్లింగ్ ట్రాక్‌లు, ఆహ్లాదకరమైన వాక్‌వేలు, ప్రశాంత వాతావరణంలో యోగా చేసుకునేందుకు ధ్యానమందిరాలను నిర్మించనున్నారు. అలాగే వివిధ అధికారిక, అనధికారిక సమావేశాల నిర్వహణకు వేదికలు, సందర్శకులు కూర్చుని మాట్లాడుకునేందుకు వీలుగా పచ్చిక బయళ్లలో ప్రత్యేక బెంచీలను ఏర్పాటు చేయనున్నారు. రోజుకు సుమారు 30 వేల మంది సందర్శకులు వచ్చినా తట్టుకునేలా ఈ పార్కును తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వందలాది మంది ఒకేసారి వస్తే ప్రవేశ ద్వారాల వద్ద రద్దీ ఏర్పడకుండా ఉండేందుకు వీలుగా పార్కుకు ఐదు వేర్వేరు చోట్ల ప్రధాన ప్రవేశ ద్వారాలను నిర్మిస్తున్నారు. వారాంతాల్లో కుటుంబాలతో గడిపేవారి కోసం ప్రత్యేక యాక్టివిటీ జోన్లు, పిల్లల వినోదం కోసం ప్లేజోన్లను కూడా సిద్ధం చేస్తున్నారు.గతంలో గుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు తమ భూములంటూ ఆక్రమించుకుని కోర్టులను ఆశ్రయించి సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం ఫారెస్ట్ రేంజ్ అధికారి డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి కస్నా నాయక్‌లు లీగల్ టీమ్‌తో కలిసి పక్కా ఆధారాలు సేకరించారు. ప్రైవేటు వ్యక్తులు కోర్టులో సమర్పించిన ధ్రువపత్రాలు నకిలీవని నిరూపించడంలో వారు విజయం సాధించారు. దీంతో ఆ భూములు పూర్తిగా అటవీశాఖవేనని స్పష్టం చేస్తూ గతేడాది సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. ఈ తీర్పు అనంతరం అటవీశాఖ ఆక్రమణలను తొలగించి రికార్డులను సరిచేసింది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోంచి దక్కించుకున్న 116 ఎకరాల భూమిని స్పష్టంగా గుర్తిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఆక్రమణల నుంచి విముక్తి పొందిన ఈ అటవీ భూమి ఇప్పుడు నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని, ఆహ్లాదాన్ని పంచే అద్భుతమైన హరితవనంగా మారబోతోంది.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

## మళ్లీ పాత రూట్లోకి అల్లరి నరేష్..

### పుట్టినరోజు కానుకగా 'రంభ ఊర్వశి మేనక' ఫస్ట్ లుక్ రిలీజ్!



టాలీవుడ్ సీనియర్ హీరో, కామెడీ కింగ్ అల్లరి నరేష్ నేడు తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు. అయితే ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని తన అభిమానులకు ఆయన ఒక అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు. తన కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 65వ సినిమా టైటిల్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా ప్రకటిస్తూనే, సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ఖరారు చేశారు. ఈ చిత్రానికి 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ సరికొత్త సోషియో ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను సెప్టెంబర్ 4, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అత్యంత ఘనంగా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది. గత కొంతకాలంగా సీరియస్ ఎమోషనల్ కథలతో అలరించిన నరేష్, చాలా విరామం తర్వాత మళ్లీ తన మార్క్ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రానికి చంద్ర మోహన్ చింతడ దర్శకత్వం వహిస్తుండగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ కలయికలో వస్తున్న మొదటి ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. 'యముడికి మొగుడు' సినిమా తర్వాత దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం అల్లరి నరేష్ మళ్లీ ఒక ఫాంటసీ జానర్ వైపు అడుగులు వేస్తుండటంతో ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి "కామెడీ గోస్ కాస్మిక్" అనే ఒక క్రేజీ ట్యాగ్‌లైన్‌ను కూడా జత చేశారు, ఇది సినిమాలోని వినోద స్థాయి ఏ రేంజ్‌లో ఉండబోతోందో ముందే హింట్ ఇస్తోంది. ఇక తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విషయానికి వస్తే, ఇది నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆకాశంలో మేఘాల మధ్య దేవలోకానికి వెళ్లే మెట్లపై అల్లరి నరేష్ ఎంతో స్టైలిష్‌గా కూర్చుని ఉండటం, ఆయన చేతిలో రంభ, ఊర్వశి, మేనకల పేర్లు రాసి ఉన్న ఒక పురాతన శాసనం పట్టుకుని ఉండటం పోస్టర్‌లో కనిపిస్తోంది. అలాగే ఆయన చుట్టూ మేఘాలలో అప్సరసలు విహరిస్తున్న దృశ్యం ఫాంటసీ ఎలిమెంట్స్‌ను అద్భుతంగా ఎలివేట్ చేస్తోంది. రంగురంగుల గ్రాఫిక్స్‌తో, వైవిధ్యమైన డిజైన్‌తో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇంద్రలోకానికి, భూలోకానికి మధ్య జరిగే ఒక మాయాజాలం, అందులో నుంచి పుట్టే కడుపుబ్బ నవ్వించే కామెడీ, ఊహించని ట్విస్టులతో ఈ సినిమా సాగనుందని స్పష్టమవుతోంది. ఈ భారీ విజువల్ కామెడీ డ్రామాలో వెన్నెల కిషోర్, నరేష్ వికె, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ సారి నమ్మండి.. నేను మాట్లాడను

టాలీవుడ్ అక్కినేని అఖిల్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ లెనిన్. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూలై 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించనుంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే వైజాగ్ వేదికగా ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా ఈవెంట్‌కు హాజరైన అఖిల్ ఈ మూవీపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. నా సినిమా వచ్చి ఇప్పటికీ మూడేళ్లయిందని.. సారీ బ్రదర్.. ఈ విషయంలో నన్ను క్షమించాలంటూ అభిమానులను కోరారు అఖిల్. నా గుండెలపై చేయి వేసుకుని చెబుతున్నా.. ఈ సారి నేను మాట్లాడను.. కేవలం నా సినిమానే మాట్లాడుతుందన్నారు. ఇంతకుమించి నేనేం చెప్పకూడదు.. రెండు రోజులుగా నేను నిద్రపోలేదు.. కళ్లద్దాలు పెట్టుకుని వద్దామనుకున్నానని తెలిపారు. మిమల్ని చూస్తుంటే జూలై 10 వరకు పనిచేసే ఎనర్జీ వచ్చిందని అభిమానులను ఉద్దేశించి అఖిల్ మాట్లాడారు.






## రావు బహదూర్ మూవీ.. ట్రైలర్ రిలీజ్

సత్యదేవ్ హీరోగా వస్తోన్న లేటెస్ట్ సైకలాజికల్ థ్రిల్లర్ రావు బహదూర్. ఈ చిత్రానికి వెంకటేష్ మహా దర్శకత్వం వహించారు. ఈ మూవీలో దీపా థామస్ హీరోయిన్‌గా నటించింది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూలై 3న థియేటర్లలో సందడి చేయనుంది. గతంలో ఆయన డైరెక్ట్ చేసిన 'కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' చిత్రాలు టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్నాయి. ఈ చిత్రాన్ని మహేశ్ బాబు, నమ్రతా శిరోద్కర్ సొంత నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ మహేశ్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైంది. ఈ ట్రైలర్ ట్రైలర్ చూస్తుంటే సైకలాజికల్ థ్రిల్లర్ మూవీగానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. మునుపెన్నడు చూడని తెలుగు సినిమా రావు బహదూర్ అంటూ ఒక్కసారిగా అంచనాలు పెంచేశారు మహేశ్ బాబు. కాగా.. ఈ చిత్రంలో వికాస్ ముప్పాల, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, కునాల్ కౌశిక్, మాస్టర్ కిరణ్ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు స్మరణ్ సాయి సంగీతమందించారు.

## సుడిగాలి సుధీర్ సినిమా.. 'లైలం బాబు'గా శివాజీ



సుడిగాలి సుధీర్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ 'లైలం బాబు' అనే పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. శివాజీ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పోస్టర్‌లో నల్లటి దుస్తులు, పంచెకట్టుతో రాతి సింహాసనంపై కూర్చొని, చేతిలో సీసా పట్టుకుని శివాజీ కనిపించిన తీరు ఆయన పాత్రలోని పవర్ ని చూపిస్తోంది. 'లైలం బాబు' పాత్రలో శివాజీ తన కెరీర్‌లోనే అత్యంత పవర్‌ఫుల్ అవతార్‌లో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ తో సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ ఈ కీలక పాత్రలో కనిపించనున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.



## పొలిటికల్ ఎంట్రీపై రాఘవ లారెన్స్ యూటర్న్.. అభిమానులకు భారీ షాక్!

నటుడు రాఘవ లారెన్స్ రాజకీయ ప్రవేశంపై గత కొద్దిరోజులుగా కోలీవుడ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ జోరుగా చర్చ సాగుతోంది. తను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలా వద్దా అనే నిర్ణయాన్ని పూర్తిగా తన అభిమానులకే వదిలేస్తున్నట్లు లారెన్స్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పోటీ చేసి తప్పుకున్న తిరుచ్చి ఈస్ట్ (తిరుచిరాపల్లి తూర్పు) నియోజకవర్గం నుంచి లారెన్స్ బరిలోకి దిగబోతున్నారంటూ సోషల్ మీడియాలో విపరీతంగా రూమర్స్ చక్కర్లు కొట్టాయి. ఈ నేపథ్యంలో వాటన్నింటికీ అడ్డుకట్ట వేస్తూ, తన రాజకీయ భవిష్యత్తుపై లారెన్స్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. తాజాగా మంగళవారం మధ్యాహ్నం సోషల్ మీడియా వేదికగా దాదాపు 16 నిమిషాల నిడివి గల ఒక సుదీర్ఘమైన వీడియోను పోస్ట్ చేసిన లారెన్స్, తన పొలిటికల్ ఎంట్రీపై పూర్తి క్లారిటీ ఇచ్చారు. వైరల్ అవుతున్న వార్తల్లో నిజం లేదని, తాను తిరుచిరాపల్లి తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే అంతటితో ఆగకుండా, తాను ఎన్నికల్లో పోటీ చేయనంత మాత్రాన రాజకీయాల్లోకి రానని అనుకోవద్దని వ్యాఖ్యానించాడు. ప్రస్తుతం తన పూర్తి ఫోకస్ కేవలం సినిమాలపైనే ఉందని, ఒప్పుకున్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడమే తన మొదటి ప్రాధాన్యతని వివరించారు. తాను ప్రత్యక్షంగా ఎన్నికల్లో నిలబడకపోయినా, తన ట్రస్ట్ ద్వారా సమాజానికి చేసే సేవలు మరియు సహాయ కార్యక్రమాలు ఎప్పటిలాగే నిరంతరాయంగా కొనసాగుతాయని ఈ కాంచన హీరో వెల్లడించారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223